ఆరాధన చేతును అన్ని వేళలా
ఆత్మతో సత్యముతో ఆరాధింతును (2)
నా ప్రాణ ప్రియుడు యేసయ్యకు
నన్ను కన్న తండ్రి నా యేసుకు (2)
తెలుగు పాటల వీడియోలు

స్తుతి స్తుతి స్తుతి స్తుతి ఆరాధన
హల్లెలూయ హల్లెలూయ ఆరాధన (2)
ఆరాధన ఆరాధన – ఆరాధన ఆరాధన (2)

1. బలవంతుడా జయశీలుడా
మృత్యుంజయుడా నా జీవనదాతా (2)
ఉన్నవాడా అనువాడా నీకే స్తోత్రము
సృష్టికర్త సజీవుడా నీకే స్తోత్రము (2)
స్తుతి చేయుట నాకు ఎంతో శోభస్కరము (2) // స్తుతి //

2. నీతి సూర్యుడా నిజమైన దేవుడా
శక్తి మంతుడా సర్వ శక్తి మంతుడా (2)
నీవు తప్ప ఎవరు నాకు లేనె లేరయ్యా
నిన్ను తప్ప వేరెవరిని పూజింపనయ్యా (2)
నిత్యము నీ నామమునే స్తుతియించెదను (2) // స్తుతి //